REGD. No HNL 18 ESTD 1930 8-3-1991 శుక్రవారం రూ. 1.50 పై

జమీన్ రైతు

సంపుటి: 62 సంచిక 10 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్

నాయకుల్లో కలవరం- ముఖ్యమంత్రికి పరీక్ష!

చంద్రశేఖర్ రాజీనామా పరిణామంవల్ల రాజకీయ పరిణామాలకు గురయ్యే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటిది. కాంగ్రెస్‌కున్న 196 మంది సభ్యులలో ఒక్క రాష్ట్రం నుంచి అత్యధికులను (39 మంది) పార్లమెంటుకు పంపిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కావడమే అందుకు కారణం. తమిళ, కన్నడ, మరాఠ్వాడాలనుంచికూడా కాంగ్రెస్ ఎంపీలున్నప్పటికీ, సంఖ్యలో తెలుగువారిదే పైచేయి. ఎన్నికలంటూ వస్తే కాంగ్రెస్‌ను భయపెట్టగల ప్రతిపక్షం వున్నదికూడా ఆంధ్రలోనే!

అందువల్లనే అక్కడ ఢిల్లీలో చంద్రశేఖర్ రాజీనామా గోకిపారేశాడన్న వార్త, ఇక్కడ హైదరాబాదులో స్కడ్ మిసైల్ మాదిరి పర్యవసించింది దాన్ని ప్రతిఘటించేందుకు ఎవ్వరిదగ్గరా ''పేట్రియాట్''లు లేవు. పిసిసి నేత శ్రీ హనుమంతరావు ఈ వార్తవిని గంగవెర్రులెత్తి, గాంధీభవన్‌లో అనుచరులనెవ్వరూ కూడ్చని ఊరడిల్లితే, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి మాత్రం గరళం మ్రింగిన శివుడిలాగా, నిశ్శబ్దంగా సెక్రటేరియం సమావేశంలో నిమగ్నమైపోయాడు. స్వయంత్రం పత్రికలవారు ఎంత గుచ్చిగుచ్చి అడిగినా 'రాజకీయ కారణం' అవాక్కై 'మౌనం' వహించి తప్పించుకొని గగనమార్గంలో ఇంద్రప్రస్థం వెళ్ళిపోయాడు. రాజశేఖరరెడ్డి, వెంగళరావు, శివశంకరాది ఎంపీలందరూ అంతకుముందే ఢిల్లీలో మకాం పెట్టివున్నారు. వీళ్ళలో ఏ కొందరు నాయకులైనా తొంగిచూడలేదే. ఢిల్లీ పరిణామాల ప్రభావం రాష్ట్రంపై ఏరూపంలో వుంటుందన్నది ఊహించడం కష్టం.

రాష్ట్రంపై ఢిల్లీ పరిణామాలప్రభావం

అయితే మంత్రులు, ఎమ్మెల్యేలాది ద్వితీయశ్రేణి నాయకులు ఇంత కాలం తగ్గబట్టుకొని వుండలేరు కదా! పత్రికల వారికి అంతకంటే ఎక్కువ కుతూహలం. దానితో చర్చలు, అంచనాలు యథేచ్ఛగా జరిగిపోతున్నాయి. చంద్రశేఖర్ పేల్చిన బాంబుకు తొలిగా బలయ్యేది పార్లమెంట్ సభ్యులే! ఎన్నికలకు తాము సిద్ధమని రాజీవ్‌గాంధీ ప్రకటించేశారు కాబట్టి, వీరందరి పదవీ కాలానికి ఆయువు తీరినట్లే లెక్క. ఇప్పటికిప్పుడు ఎన్నికల బరిలోకి దిగడానికి ఏ ఎంపీ కూడా సిద్ధంగా లేడు. అంగం వెంగళరావు వంటి సీనియర్ నాయ

—కొరవ 6 వ పేజీలో

మూడ్నాళ్ళ ముచ్చటే అయింది ?

ఇద్దరు గూండాల మధ్య ఆహుతైన అరబ్ ప్రజలు!

గల్ఫ్‌లో తొంగిచూసి [illegible] వెన్నెల అమెరికా [illegible] ఎక్కుపెట్టుకొని [illegible] కోత తిరిగి కట్టుకోవడానికి రావణ బ్రహ్మ దగ్గర మంత్ర తంత్రాలు చదివాయి; రావణ మాయ ఫలించింది. ఈనాటి సద్దాం హుస్సేన్ దగ్గర ఆవేవీ లేవు. ఆయనకు మిగిలింది తీరని అవమానం, పగతో రగిలే



సద్దాం హుస్సేన్

హృదయం; ఇరాక్‌కు మిగిలింది ఎత్తి పారేయడానికి కూడా అలివికాని శవాల గుట్టలు. ఎటు చూసినా స్మశానాన్ని తలపింపజేసే వినాశకర దృశ్యాలు.

సద్దాంపై గెల్చిన సంతోషంతో విజయోత్సవాలు జరుపుకొంటున్న జార్జి బుష్ కి, లక్షలాది ఇరాక్ ప్రజల మరణరోదన వినపడ్డలేదు. లేదా, వాటిని పాప్ సంగీతపు హోరులాగా విని ఆనందిస్తారేమో బుష్. అరబ్ యుద్ధం అంతం తర్వాత [illegible] బుష్ అటు సద్దాం ఇద్దరు నాయకులుగా కన్పించడం లేదు; [illegible] మానవత్వం కన్పించడం లేదు; [illegible] ఈ ఇద్దరునాయకుల బొమ్మలు [illegible] తెరపై కన్పించగానే పర్పవెత్తుతున్నారాగే ఒకరు గూండాలుగా [illegible] మానవత్వమున్నది కలికానికి కూడా లేని [illegible] కన్పిస్తున్నారు.

> ఇరాక్ యుద్ధంలో
> అమెరికా
> మానవతారహితంగా
> ప్రవర్తించింది!

సద్దాం చేసింది తప్పే; ముమ్మాటికీ ఆనాటి కువైట్ దురాక్రమణ పరోన్మత్త చర్యే; దానిని ప్రపంచం ఖండించవలసిందే; అతడికి ఆ మార్గంలో మళ్ళీ అటువంటి అకృత్యాలకు తలపడనిరీతిలో బుద్ధిచెప్పవలసిందే; కువైట్ ప్రజలచేతికి పడిన శృంఖలాలను తెగత్రెంచవలసిందే; ఐక్యరాజ్యసమితి ఆశయాలను నెరవేర్చవలసిందే కాని ఆ సాకుతో అమెరికా సృష్టించిన నరమారణహోమం మాత్రం ఇంకా ఘోరమైనది.

చరిత్రలో ఛంఘీజ్‌ఖాన్‌వంటి పరమ కసాయి పాలకులకంటే హీనంగా, పాశవికంగా ప్రవర్తించింది అమెరికా. నవనాగరిక ప్రపంచం నాగరికతాలముందు తలదించుకోవలసినరీతిలో వ్యవహరించింది అమెరికా. సద్దాంపై ప్రపంచ ప్రజలలో వున్న ద్వేషాన్ని సాకుగా వాడుకొని అమాయక ఇరాక్ ప్రజల జీవితాలను కాలరాచింది అమెరికా.



జార్జి బుష్

గల్ఫ్‌యుద్ధంలో ఇరాక్ గడ్డపైన అమెరికా సైన్యం సృష్టించిన విధ్వంసాన్ని, విలయాన్ని చూస్తుంటే అమెరికన్ నేతలు తమను తాము నాగరికులుగా ఎట్లా చెప్పుకుంటారా అన్న సందేహం కల్గుతుంది. బాగ్దాద్, బాస్రా వంటి నగరాలను అమెరికన్ విమానాలు నేలమట్టం చేశాయి. చెప్పుకోదగ్గ భవంతి ఆ రెండు నగరాలలో మిగల లేదు. వాటికి కరెంటు లేదు, నీళ్ళు లేవు, ఆస్పత్రులు లేవు. మందులు లేవు. తినడానికి చాలినంత తిండి లేదు. తిరగడానికి వాహనాలు లేవు. వాహనాలకు పెట్రోలు లేదు. ఒక్క నెలరోజులలో ఆ ఆధునాతన నగరాలు రెండింటినీ రాతియుగంరోజులకు నెట్టివేసింది అమెరికన్ సైన్యం.

ఇంకొక ప్రక్క కనీసం లక్షా 50 వేల మంది సైనికులు ఈ పోరులో హతమారిపోయారు. మూడంటే మూడు రోజుల భూతలయుద్ధంలో అమెరికన్ సైనికులు, ఇంత మందిని కలుగుల్లోని ఎలుకలను చంపినట్లు చంపారు. ఆనాటి చెంఘీజ్‌ఖాన్ ఏమరుపాటులో ఏ ఒక్క క్షణమైనా కరుణ, జాలి ప్రదర్శించి వుంటాడేమో కాని, బుష్ బండరాతి గుండెలో మాత్రం జాలి అనే పదార్థానికి చోటు దొరకలేదు.

యుద్ధంలో సైన్యం చావడం సహజమే. కాని ఇరాక్‌లో జరిగింది అదికాదు. యుద్ధం మాని వెనుతిరిగి వస్తుండిన ఇరాక్ సైనికులను వెంటాడి, వేటాడి, చుట్టుముట్టి, నిర్దాక్షిణ్యంగా చంపారు. యుద్ధంలో తన ఓటమిని సద్దాంహుస్సేన్ బేషరతుగా అంగీకరించిన తర్వాత కూడా పిచ్చిపట్టిన మత్తగజంవలె వీరంగమాడి శవాల రాసులు పోశారు. ఐక్యరాజ్యసమితి నిస్సహాయంగా, చేష్టలుడిగి ప్రేక్షకురాలివలె చూస్తూవుండి పోవడంతో తమ చిత్తంవచ్చినట్లు ప్రవర్తించారు. ప్రపంచదేశాల అభ్యంతరాలన్నింటినీ ప్రక్కనబెట్టి, పచ్చినెత్తుటి ఏరులు ప్రవహింపజేశారు.

ఇరాక్‌లో మృగరాజువలె అమెరికా వ్యవహరించడానికి కారణం- అంతర్జాతీయంగా రష్యా బలహీనపడడమే. కమ్యూనిస్టు దేశాలలో వచ్చిన పరిణామాలు తిరుగుబాట్లు, స్వదేశంలో గోర్బచేవ్

—కొరవ 6 వ పేజీలో

పినాకినీ తీరం

'అజ్ఞాతవాసం' అందరికీ అవసరమే!

జర్నలిస్టులు, పోలీసు వృత్తులు నేరస్తుల ప్రవృత్తులు దాదాపు ఒక్కటిలా [illegible] అందుకు పత్రికా రచయితలు [illegible]. పరిశోధనాత్మక జర్నలిజంలో ప్రత్యేకంగా కృషి చేసేవారికి ఇది వర్తిస్తుంది. నేరపరిశోధకులే కాదు, క్రాస్ ఎగ్జామిన్ చేసి వ్యక్తులనుండి వివరాలను రాబట్టడంలో సీనియర్ క్రిమినల్ లాయర్‌కు మించిన పరిజ్ఞానం కొందరు జర్నలిస్టులకు వుంటుంది. అది చదివితే వచ్చేదికాదు. నేర్పితేనే అబ్బేదికాదు; అవసరం, ఆసక్తి, అభిరుచి, అనుభవం జర్నలిస్టును అందులో తీర్చిదిద్దుతాయి.

అంత పరిశోధనాత్మక వార్తగా చెప్పుకోదగింది కాకపోయినా, నెత్తిమీద వున్న ఫైళ్ళభారమును కాసయినా తగ్గించుకోడానికి ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డి 5 తేది 'అండర్ గ్రౌండు'కు పోయాడని 6 తేది ఒక తెలుగు దినపత్రిక ఇచ్చిన వార్త పరిశోధనాఫలితంగా దొరికిన ప్రత్యేక వార్తక్రిందకే వస్తుంది. 4 తేదీ జనార్దనరెడ్డి మహారాష్ట్ర ముఖ్యమంత్రి కుమారై పెళ్ళికి పూనేకు పోయివచ్చాడు. అంతే, మళ్ళీ 6 తేది ప్రొద్దుటివరకు ఎవ్వరికీ కనపడలేదు, వినబడలేదు. ఆయన ఆచూకీ రాజధాని విలేఖరులకు కష్టసాధ్యమైపోయినట్లుంది. కొన్ని పత్రికలైతే రాజీవ్‌గాంధీతో చర్చించడానికి ఢిల్లీకి పోయాడని వూహించాయికూడా. కాని ఆఖరుకు అసలుసంగతి పట్టేశాయి— పేరుకొనిపోయివున్న ఫైళ్ళను పరిష్కరించడానికి [illegible] ఆయన ఒక రహస్యప్రదేశంలో ఏకాంతంగా గడిపాడట. ఆ రహస్య స్థావరం ఎక్కడో దూరం అనుకున్నారుగాని, అది ఆయన బంగళాయేనట. [illegible] పేరులు లెక్కపెట్టే పత్రికలవాళ్ళనుకూడా ఎట్లా బురిడీ కొట్టించాడో చూడండి జనార్దనరెడ్డి!

ఈవిధంగా ఒక్క జనార్దనరెడ్డేకాదు, పెద్దపదవిలోవున్న ప్రతిఒక్కడు అప్పుడప్పుడు అండర్‌గ్రౌండ్‌లోకి పోతప్పదు. శ్రీమతి ఇందిరాగాంధీ విశ్రాంతి పేరతో సుదూరపు ప్రకృతి రామణీయక ప్రదేశంలో రెండుమూడు రోజులపాటు ఫైళ్ళలో మునిగిపోయేది; రాజీవ్ గాంధీకూడా అపనే చేసేవాడు. మామూలురోజులకంటే, ఆఫీసులోకంటే, అధికార నివాసంలోకంటే, ఎక్కువపని జేసినా 'విశ్రాంతి' పేరుచెప్పినందువల్ల విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి పోయారని ప్రతిపక్షం విమర్శలకు వారు గురికావలసివచ్చేది. ప్రధానులు ముఖ్యమంత్రులేకాదు, జిల్లా కలెక్టర్లవంటివారు కూడా పేరుకపోయిన ఫైళ్ళను చూడడానికి ఒకటి రెండురోజులు ఏదైనా మారుమూల ప్రదేశంలో మకాం చేసేవారు. గతంలో నెల్లూరుజిల్లా కలెక్టర్లు కొందరు [illegible] రహదారి బంగళాను ఇందుకోసం వినియోగించుకునేవారు. ఇప్పుడు ఫోన్లు పెరిగిపోయాయిగదా!

అధికారంలోవున్న రాజకీయవాదులకుగాని, అధికార్లకుగాని విజిటర్లను చూడడానికి, ఫోన్లలో మాట్లాడడానికి, సభలు సమావేశాలకు హాజరుకావడానికి వున్న ప్రొద్దు చాలదు. ఇక ఫైళ్ళు ఎప్పుడు చూస్తారు? ప్రధానిగా పండిట్ నెహ్రూ రోజుకు పద్దెనిమిదిగంటలు పనిచేసేవారని, ఉత్తర ప్రత్యుత్తరాలు నిశీధంలో డిక్టాఫోన్ రికార్డర్‌కు డిక్టేట్ చేస్తే, వుదయం [illegible] టైపుచేసేసరికి స్టెనోలకు నిద్రసరిపోయేదని చెప్పుకునేవారు. నెహ్రూ పోయాక ప్రధానిగా ముఖ్యమంత్రిగావుండే ప్రతిఒక్కరూ నిద్రాహారాలుమాని పనిచేయక తప్పదు. ఆ పదవుల్లో వుండే మహావ్యక్తులకు రాత్రి [illegible] అనిపించదు; అందుకోనే [illegible] చేస్తారు!

జనార్దనరెడ్డికి కాలం చాలనివాడు. సరదాగా ప్రేక్షకులుకూడా చాలాఎక్కువే. చూడడానికి వచ్చిన ప్రతిఒక్కరినీ పలకరింపుతో సంతృప్తిపరచాలనే నియమాన్ని పాటిస్తున్నందువల్ల, ఇతర [illegible] కార్యక్రమాలవల్ల ఆయన రాత్రి 1.30 వరకు పనిచేయవలసివస్తున్నదంటున్నారు. అదికాక, శాసనసభసమావేశాలలోగా అన్ని జిల్లాలను ఒకసారి సుడిగాలి పర్యటనగా చుట్టిరావాలనే సంకల్పంతో ఒక్కోజిల్లాలో రెండురోజులు తిరుగుతున్నారు; ఇప్పటికి సగం జిల్లాలు పూర్తిచేసినట్లున్నారు. మధ్యలో ఢిల్లీ యాత్రలు. వ్యక్తులతో సంభాషణలను ఆయన [illegible]; ఒక్కనిమిషం [illegible] పొడిమాటలు మాట్లాడుతున్నారు. కాలాన్ని, మాటలను ఇంత పొదుపుగా వినియోగిస్తున్నా ఆయనకు టైం చాలడంలేదంటే పనిభారం ఎంతో వూహించుకోవచ్చు. అటువంటివ్యక్తికి ఒక్కరోజు అజ్ఞాతంగా గడపవలసిన అవసరం కలగడంలో ఆశ్చర్యంలేదు. [illegible] వేకువఝాము నుండి అర్ధరాత్రి వరకు టెలిఫోనును చెవికి అతికించుకొని వుండే వ్యక్తి, తెల్లవారకముందే టెలిఫోన్ రింగ్‌తో లేచే అలవాటుండే జనార్దనరెడ్డి అజ్ఞాతవాసపు మరురోజు ఉదయం ఎనిమిది వరకు నిద్ర లేవలేకపోయాడట! అంటే ఒక పగలు, ఒక రాత్రి పూర్తిగా ఫోన్లకు దూరంగా ఫైళ్ళతో తాదాత్మ్యమంది పోయాడన్నమాట! ఒక్క జనార్దనరెడ్డే కాదు పెద్ద బాధ్యతల్లోవుండే ప్రతి ప్రజా

—కొరవ 6 వ పేజీలో

జమీన్‌రైతు

ఎన్నికలే శరణ్యం!

ప్రధాని చంద్రశేఖర్ రాజీనామా యిచ్చారు; పార్లమెంటు రద్దుకు సిఫారసు చేశారు. కాంగ్రెస్‌తోసహా అన్నిపార్టీలు కోరుతున్నాయి కాబట్టి మధ్యంతర ఎన్నికలుతప్ప మార్గాంతరంలేదు.

చంద్రశేఖర్ పదవిని వదలుకున్నారు అనడంకంటే పదవు నిలుపుకున్నారు, అభిమానాన్ని కాపాడుకున్నారు అనడం సముచితం. చంద్రశేఖర్ రాజీనామా ఆకస్మికమనేదితప్ప అది అనూహితమూకాదు, ఆశ్చర్యకరమూకాదు. పార్లమెంటులో పదిశాతం మంది సభ్యులుకూడా లేని చంద్రశేఖర్ వీనాచైతేకాంగ్రెస్ బలంతో అధికారానికి వచ్చారో అనాడే అది అల్పాయుస్సు ప్రభుత్వం అని తేలిపోయింది బయటపార్టీ బలంతో ఏర్పడే ప్రభుత్వం రాత ఎప్పుడూ ఇంతేనని రుజువుకావడం ఈ పుష్కరకాలంలో ఇది మూడవసారి. 1979 లో చరణ్‌సింగ్ ప్రభుత్వం పార్లమెంటు ముందు నిలబడకుండానే పతనమైంది; గత నవంబరులో బి. జె. పి తన బలాన్ని వుపసంహరించుకున్న తర్వాత వి.పి. సింగ్ ప్రభుత్వం పడిపోయింది. ఏ పార్టీ బలంతో తన ప్రభుత్వం నడుస్తున్నదో ఆ పార్టీ పెట్టిన షరతుకు షూపిరితిరగక చంద్రశేఖర్ ప్రభుత్వం గుటుక్కుమన్నది. కాగస్వాములు కాకుండా బయటనుండి వచ్చే బలంతో ఏర్పడే మైనారిటీ ప్రభుత్వాలు మనలేక పోవడమేకాదు; స్పష్టమైన మెజారిటీ తేకుండా, ఆశయాల్లో విధానాల్లో పరస్పర భిన్న మార్గావలంబులైన పార్టీలవారితో కలసి అవకాశవాదంగా ఏర్పడే ప్రభుత్వాలూ బ్రతకవని రెండుసార్లు నిరూపణైంది. 1977 జనతా, 1989 జనతాదళ్ ప్రభుత్వాలు అంతరంగిక విభేదాలతో అర్ధాంతరంగా దిగిపోవలసిరావడమే అందుకు తార్కాణం.

ప్రధాని కాగలిగాననే సంతృప్తికోసం కాంగ్రెస్‌ను నమ్ముకొని చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎంతతప్పో, నమ్మించి నట్టేటముంచిన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీవ్‌గాంధీది అంతకంటే పొరతప్పిదం. సూటిగా చెప్పవలసివస్తే అది తప్పిదంకాదు, నమ్మకద్రోహం! తనను నమ్ముకున్న ప్రభుత్వాన్ని, ఆత్మాభిమానాన్ని చంపుకొని, అపవాదులను భరిస్తూ, అడుగడుగున ప్రతిబంధకాలను అధిగమిస్తూ వంగివంగి నడుస్తున్న ప్రభుత్వాన్ని త్రోసివేయదగిన ప్రబలమైన కారణంకాదు- రాజీవ్‌గాంధీ ఇంటిముందు హర్యానా గూఢచారుల నిఘాసమస్య. అది ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఎన్నుకున్న ఒక నెపంమాత్రమే! బాధ్యతగలిగిన కాంగ్రెస్‌పార్టీ చేయదగిన పనిగాదిది. దీనివల్ల నష్టపోయింది చంద్రశేఖర్ కాదు, బలహీనమైన జనతాదళ్ (ఎస్) కాదు; ప్రజలదృష్టిలో పలుచనైంది, కళంకాన్ని కొనితెచ్చుకున్నది రాజీవ్‌గాంధీ నాయకత్వము, కాంగ్రెస్ మహాసంస్థ అని చెప్పకతప్పదు.

పార్లమెంటు మధ్యంతర ఎన్నికలు తప్పనిసరి అయ్యాయి; ప్రస్తుతసమయంలో ఎన్నికలంటే— న్యాయశాస్త్రవేత్త పాల్కీవాలా వెలిబుచ్చినట్లు— మళ్ళీ అస్థిరతను కోరితెచ్చుకోవడమే! కాని ప్రజా తీర్పుకు నిలబడడంతప్ప మరో దారితెన్ను కనపడడంలేదు. పార్లమెంటు రద్దు అలస్యంకావడం, కాంగ్రెస్ వైఖరి అస్పష్టంగా వుండడం వల్ల అపద్ధర్మ ప్రధానిగా రాజీవ్‌గాంధీని గద్దెక్కించే కుట్ర ఏదైనా వున్నదేమోననే అనుమానంతో చంద్రశేఖర్ బి. జె. పి. లతో సహా ప్రతిపక్ష పార్టీలన్నీ పునరైక్యమయ్యాయి. కాంగ్రెస్ నాయకత్వం వరుసగా చేస్తూవస్తున్న తప్పటడుగుల ఫలితంగా ఏర్పడిన మరో ప్రమాదకర పరిణామం ఇది. వెంటనే కాంగ్రెస్ ఎన్నికలకు సిద్ధమై, సుస్థిర ప్రభుత్వ నినాదంతో వాటిని ఎదుర్కోవడంతప్ప మరే ఇతర ఆలోచన చేసినా కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయడమే అవుతుంది!

జమీన్‌రైతు

7-3-1941

12 పేజీలు అణా

సత్యాగ్రహవార్తలు

దేశంలో మొత్తం మీద 3 లక్షల రూపాయలకు పైగా జరిమానాలు విధింపబడినవి. ఇందులో ఆంధ్రదేశానికే వ్రాతము లాటూలం. అరెస్టుల మొత్తం 4749. ఇందులో జవ్హార్‌లాల్‌గారి రాష్ట్రానికి అగ్రస్థానం.

పత్తేఖాన్‌పేటలో సత్యాగ్రహం

'జమీన్‌రైతు' కార్యాలయంలో కంపోజిటర్లయిన శ్రీ అరిగెల వీరరాఘవయ్య, గూడూరు శేషారెడ్డిగార్లు మార్చి 8 తేదిన పత్తేఖాన్‌పేటలో వినాయకుని గుడివద్ద సత్యాగ్రహం చేశారు. పేటలోని కౌన్సిలర్, పౌర ప్రముఖులు సత్యాగ్రహులకు పుష్పమాలలు వేసిరి.

గూడూరు రైతుసభలో కొట్లాట

సభాధ్యక్షులు : రా॥ సా॥ చింతా గోవిందరెడ్డి గారు

ప్రారంభకులు: సబ్‌కలెక్టర్ గెల్లిటీగారు

సభ గూడూరులో 5.3.41 సాయంత్రం సినిమాహాలులో జరిగింది. సభకు రెండు మూడు వందల మంది ప్రజలు వచ్చారు. ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసం అయిన తర్వాత గెల్లిటీగారు నిలుచుకొని ప్రారంభోపన్యాసం ఇంగ్లీ

50 ఏళ్ల క్రితం ఈ వారం

షులో గావించగా తహశీల్దారు కూర్చొని తెలుగుతర్జుమాచేసిరి. సభలో రాజకీయాలువచ్చేట్లున్నవని గెల్లిటీగారు త్వరగా వెళ్లిపోయారు. వారు ప్లాటుఫారందాటగానే రామానాయుడు, రంగాచారిగారలు ప్లాటుఫాం ఎక్కారు. వెంటనే రైతుసంఘ సెక్రటరీన్నీ, యూనియన్‌బోర్డు ప్రెసిడెంటున్నూ, యుద్ధకమిటీకార్యదర్శిన్నీ, గెల్లిటీగారి శిష్యుడున్నూ అయిన యర్రంరెడ్డి లక్ష్మినారాయణరెడ్డిగారు రంగాచారిని ఒకమువు చెంపదెబ్బ కొట్టుతూ బూతుమాటలతో గద్దించారు. ఆ తర్వాత రాత్రి నాలుగువేలమంది హాజరై జరిగిన పెద్ద బహిరంగసభలో ఇంతదగిందికాం గ్రెసు రాజకీయాలను గూర్చిన్ని, రామానాయుడు-రంగాచారిగారలు అనాడు రైతుసభ పేరుతో జరిగిన బూటకపు నాటకాన్ని గూర్చిన్ని లక్ష్మినారాయణరెడ్డిగారి దౌర్జన్యాన్ని గూర్చిన్ని మాట్లాడిరి. ఆ దౌర్జన్యాన్ని అందరు నిరసించి తమ్ము వేసిరి. అతన్ని ప్రెసిడెంటుగా రాజీనామా పెట్టిపొమ్మని కేకలువేసిరి.

నిప్పు పెట్టెలమీద 150 లక్షల అదనపు పన్ను

నిప్పుపెట్టెలమీద విధిస్తున్న సుంకపురేటును రెండింతలు చేశారు. 160 లక్షల ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది ఇందువల్ల ఒకపైసా ఎగ్గిపెట్టె అర్ధణా అయింది.

విమానాలు తయారు

అమెరికాలో జనవరిమాసంలో 1086 విమానాలు తయారైనవి. వాటిలో 967 విమానాలను ఇంగ్లండులోని సైనికశాఖావసరాలకు ఇస్తారట.

మునిసిపల్ టీచర్లపోస్టులు భర్తీచేయరా?

నెల్లూరు మునిసిపాలిటీలో టీచర్లపోస్టులకు సంబంధించి, నియామకాలను నిరవధికంగా వాయిదావేయడం దారుణం. ఏళ్ళతరబడి వాయిదాలు పడినతర్వాత గత డిసెంబరులో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. అవినీతి ఆరోపణలతో అవి ఆఖరిక్షణంలో రద్దయినాయి. పరీక్షలు రద్దుచేసేసమయంలో నెలలోపల కలెక్టరు ఆధ్వర్యంలో తిరిగి నిర్వహిస్తామని ఛేర్మెన్ శ్రీ టి. రమేష్‌రెడ్డి ప్రకటించారు. ఆమాటచెప్పి నాలుగు నెలలైపోతున్నది. ప్రభుత్వంనుంచి అనుమతి వచ్చి కూడా నెలదాటుతున్నది. కాని ఛేర్మెన్‌గారు ఆ విషయమే పట్టించుకోవడంలేదు. కనీసం పరీక్షలు నిర్వహిస్తామన్న ఆలోచనకూడా చేయడంలేదు. ఉపాధ్యాయ శిక్షణపొందిన ఎందరో నిరుద్యోగ యువతీయువకులు ఎన్ని సంవత్సరాలనుంచో ఈ ఉద్యోగాలకోసం ఎదురుచూస్తున్నారు.

ఖాళీలనుపూరించడానికి ప్రభుత్వ అనుమతిరాక పలుశాఖలు ఇబ్బందిపడుతుంటే, ప్రభుత్వం అనుమతి ఇచ్చిన పోస్టులను పూర్తిచేయలేని అసమర్ధతతో మునిసిపాలిటీ వుండడం సిగ్గుచేటైన విషయం. నిరుద్యోగుల కడుపుకొట్టడంతోపాటు, అసలే విద్యాప్రమాణాలుకూడా అధ్వాన్నంగావున్న మునిసిపల్ స్కూళ్ళు మరింత పతనమైపోతున్నాయి. చదువుచెప్పేవారులేనప్పుడు స్కూళ్ళునడపడమెందుకు?

ప్రభుత్వంనుండి లాలగిన ఏడు నెలలకు కూడా ఉద్యోగ నియామకాలు చేయలేని అసమర్ధనేతలు వుండీ దండగే. తమచేతకానప్పుడు పదవులకు రాజీనామాలిచ్చి పారేసి, అధికారులకు అప్పచెప్తే, వారైనా నిరుద్యోగులకు న్యాయంచేసారుకదా!

నెల్లూరు — ఒక నిరుద్యోగి

ఆమాట చెప్పడానికి సిగ్గువేయలేదా?

నెల్లూరు మునిసిపల్ స్కూళ్ళలో నల్లబల్లలకు రంగువేయడానికి కూడా గతిలేని దుస్థితిలో పడిపోయామని, బోర్డులకు రంగులు వేయించుకునేంతకాలం తెలియదని ఛేర్మెన్ టి. రమేష్‌రెడ్డి చెప్పినట్లు పత్రికలో వార్త చూసి విస్మయం కల్గింది. ఆమాట చెప్పడానికి ఆయనకు సిగ్గువేయకపోవడమన్న సందేహము కల్గింది.

నెల్లూరు మునిసిపాలిటీ ఇంతటి దయనీయస్థితిలో ఇదివరకెప్పుడూ వున్నట్లు మనం వినలేదు. రావలసిన బకాయిలు ఇతర రెవిన్యూ అంతా ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. కాని సిబ్బందికి జీతాలివ్వడానికి డబ్బులేదంటున్నారు. ఈ వసూలుచేసినదంతా ఏ 'అభివృద్ధి' కోసం ఖర్చుపెడుతున్నారో అర్ధంకాదు. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగానేవుంది. వీధిలైట్లు మెయిన్‌రోడ్లలోకూడా వెలగడం మాని వేశాయి. దోమలబెడద తగ్గలేదు. నీటికొళాయిలు ఎన్ని పనికిరాకుండాపోయాయో పర్యవేక్షించే నాథుడేలేడు. డ్రైనేజి పొంగిపొర్లుతూంది. ఈ పరిస్థితులలో ఛేర్మెన్, అన్నగారు బుద్ధవిగ్రహానికి 4 కోట్లు తగలేసినట్లు విగ్రహాల స్థాపనకు ఖర్చుపెడుతున్నారు. జాతినేతలను

—తరువాయి 8 పేజీలో

నెల్లూరు చెరువు నీళ్లకు ఆయిల్ కాలుష్యం!

వర్గామిట్టలో వి. ఆర్. కళాశాల ప్రక్కన రోడ్డువెంబడిగ జరిగే మైదానానికి దిగువ, ఐసిసిఎస్ ప్రక్కనే, నెల్లూరు చెరువులో తెల్లవారు జామునుంచీ, రాత్రి పొద్దుపోయే వరకూ ప్రతిరోజూ కనీసం వందలాదిలైనా నెల్లూరు చెరువు నీళ్లలోకి వదిలి ఇంచి, అక్కడే ఉత్రం చేస్తున్నారు. రోడ్డుకు వెంబడిగ మైదానానికి ఎదురుగానేవున్న అంబేద్కర్ నగర్‌లోని కొందరికి లారీ క్లీనింగ్ ఒక వృత్తిగా మారింది. బాగా ఎప్పుడూ కొన్ని రాత్రిపూట మైదానంలో ఆగి, ఉదయాన్నే చెరువునీటితో ఉత్రపడించు వ్యాపారానికి వెళ్తున్నాయి.

చెరువులోదిగి పడితే కనీసం ఒక 60 గజాల వరకూ చెరువునీరే అడుగునుంచి డీజల్ ఆయిలు పైకి తేలివస్తున్నది!

ఇలాప్రవృత్తే ఎంతోకాలానికి చెరువు ఎండిపోయే పరిస్థితి ఉండేది. ఇప్పుడు సోమశిల నీళ్ళు వస్తూండటంవల్ల చెరువు ఏ దడమంటూ ఉండదు దాకిరేవులూ, పశువుల్ని కడగడమూ దాల వృట్టు ఈ లారీ క్లీనింగ్ కూడా కాలుష్యానికి తోడయింది. ఈ కాలుష్య కార్యక్రమం నిర్విరామంగా సాగడమేగాక దినదినాభివృద్ధిచెందుతూ ఉంది కూడా. చెరువుకట్టు మీద కొంత కాలం క్రితం, మోటారు వాహనాల్ని శుభ్రపరిచేందుకు సిమెంటు తో తొట్టికూడ్డి ఉన్నాడుగాని దానిని ఎవరూ గింధక పోవడంతో అది పాడుబడిపోయింది.

నెల్లూరు చెరువు నీళ్ళు పొలాలను కాలువలగుండా కొన్ని కిలోమీటర్లు పోతాయి; వాటిని మారిపాలి జనం త్రాగుతారు. కలుషితమైన నీళ్లను త్రాగితే వారి ఆరోగ్యం ఏమి కావాలో? ఆలోచించండి. నెల్లూరు చెరువులో దినదినానికి ఎక్కువై పోతున్న ఆయిల్ కాలుష్యంగా వాటిని అరికట్టుటకు అధికారులు చర్య లు తీసుకోవడం అవసరం.

సింహపురి

బెంగుళూరు నెల్లూరుల మధ్య స్పెషల్ సూపర్ డీలక్స్ బస్‌లు

నెల్లూరు బెంగుళూరుల మధ్య 1 తేది నుండిరెండు స్పెషల్ సూపర్ డీలక్స్ బస్‌లు ప్రవేశ పెట్టింది ఆర్‌టిసి. అంతర్జాతీయ ప్రమాణాలననుగుణంగా నిర్మించిన ఐస్‌లిని హైడ్రాలిక్ స్టీరింగ్, క్లచ్‌లు, సింక్రోమెష్ గేర్ బాక్స్‌లతోపాటు, బేసిన్ కు ఎయిర్ కుషనింగ్ స్ప్రింగులు అమర్చారు. పీరిపల్ల రోడ్డుగతుకులవల్లవచ్చే కుదుపులు బస్‌లోవున్నవారిని బాధించవు. ఇ బస్ వెనుకవైపు బిగించారు. అందువల్ల వెనుక సీట్లలోనివారు సైతం ఎగిరి పడాల్సిన అగత్యంతప్పుతుంది. బస్‌లోపలిభాగాన్ని సౌండ్ ప్రూఫ్‌చేసి, వాల్ గ్రేడియండ్ ఫ్లోర్ సీటింగ్ అమర్చారు. దానితో రాత్రిపూట సుఖంగా నిద్రపోయే అవకాశం ఏర్పడుతుంది. ఈ అదనపు సౌకర్యాలన్నింటికి బస్‌కు ఏడు లక్షలు ఖర్చయిందట ఖర్చుచేసినవారు ఒక ఎయిర్ కండీషనర్ కూడా బిగించివుంటే మరింత సౌకర్యంగా వుంతే దనుకుంటాము.

ఎమ్మెల్యేలు శ్రీ సి. వి. శేషారెడ్డి, శ్రీ జె కె రెడ్డి ఈ బస్‌లకు 1 తేది రిబ్బను కత్తిరించారు. రోజూ బెంగుళూరు, నెల్లూరుల మధ్య తిరుగుతాయి.

చెళ్ళపిళ్ళ వర్థంతి

'కళాసుధ' ఆధ్వర్యంలో 28 తేది సాయంత్రం టౌన్ హాల్ లో స్వర్గీయ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి 41 వర్థంతి సభ జరిగింది. శ్రీ వాకాటి పెంచలరెడ్డి అధ్యక్షించారు. సంస్కృత కళాశాల మాజీ ప్రిన్సిపల్ శ్రీ కె ఎస్. రామానుజాచార్యులు మాట్లాడుతూ ప్రాచీనత్వాయికి దిగివచ్చిన మహాకవులైన తిరుపతి వేంకట కవులలో ఒకరైన స్వర్గీయ చెళ్ళపిళ్ళ తెలుగువెలుగు వెదజల్లిన కవిభాస్కరుడని ప్రస్తుతించారు. తమ నాటకాలద్వారా తేట తెలుగు పద్యాలతో, అతిసామాన్యులనూ ఆకట్టుకొనే సంవిధానంతో కాలాన్ని తెలుగుపల్లెలకు సుపరిచయంచేసిన మహనీయుడని కీర్తించారు. జంటకవుల్లో ఒకరైన 'తిరుపతి' కవి మరణించినా-తానొక్కడే చేసిన సాహితీ సృష్టిని సైతం జంట కవుల పేరుతో ప్రాచుర్యంలోకి తెచ్చిన చెళ్ళపిళ్ళ ఆదర్శమూర్తి అన్నారు శ్రీ రామానుజాచార్యులు.

సంస్కృత, తెలుగునాటకాలలో అద్వితీయ ప్రావీణ్యం చూపిన శ్రీ దుర్భాకుల వెంకటసుబ్బయ్య, పురుష పాత్రలనూ అద్భుతంగాపోషించి, మెప్పించిన శ్రీమతి అబ్బూరి కమలాదేవిని కళాసుధ సత్కరించింది. శ్రీ వైద్యుల శ్రీనివాసరావు ఈ సభకు స్వాగత వందనాలాచరించారు.

ఐ ఎన్ టి యు సి యూత్ కమిటీ

నెల్లూరుజిల్లా ఐ ఎన్ టి యు సి యువజన విభాగానికి కార్యవర్గం నియమించారు. అధ్యక్షుడుగా శ్రీ పి లీలామోహనకుమార్, ఉపాధ్యక్షుడుగా శ్రీ వి. రామమోహనరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కనమర్ల పూడి రామన, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ బల్లాల రమేష్, సహాయ కార్యదర్శిగా శ్రీ షేక్ మొహిద్దీన్ నియమితులైనారు శ్రీ వై. ఐ ప్రసాదరావు ఈ కమిటీని ఎన్నికైనరు.

ఆనం సంజీవరెడ్డికి వైశ్యుల సన్మానం

శాసనసభ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిని 1 తేది, స్టోన్‌హౌస్‌పేటలోని శ్రీ ఆదెప్పనాయుడు కళ్యాణ మండపంలో వైశ్యులు ఘనంగా సత్కరించారు. ఆర్య వైశ్య సంక్షేమ మహాసభ అధ్యక్షుడు శ్రీ మాదాల గోపాలయ్య అధ్యక్షించారు మేకపాటి గోపాలకృష్ణారెడ్డిగారు. సంజీవరెడ్డిలోని సుగుణాలన్నింటినీ కొత్తగా అన్వేషించి వాటిని తయారుచేసుకొని వచ్చినట్లున్నారు. చెప్పినమాట చెప్పకుండా

—కొరవ 9 వ పేజీలో

సంజాయిషీ ఇవ్వాలి!

జయంపు కృష్ణ

ఏమన్నారు?
ఏమి తిన్నారు?
నిన్నటివరకు నిప్పులు కురిపిం,
నేడు తప్పిన తల్లుల
మౌన మంత్రంగులా?
రాజకీయ రంగులు
నియంతల హంగులు
రక్తదాహపు పొంగులు
హతుల అర్తలో
చూసుకుంటున్నాయి; మృతుల
జాడలు చూసుకుంటున్నాయి.
బయటకెళ్ళిన శక్తి
అర్తనాదం ఏ దిశలో?
స్కూలుకెళ్ళిన చిట్టి
మర్దించినది ఏ దిశలో?
బ్రెడ్ బెన్‌లోని అమ్మ
గుండె చెల్లిన ధ్వని?
యుద్ధరంగంలో కొడుకు
ఒంటెగిన విలపి?
స్కడ్‌లు, పేట్రియాట్‌లు
అరవ దీపావళి సంబరాలు
ఏ అంబరాల ఆడంబరాలు?
ఎవరికోసం యుద్ధం?
ఎవరిది గెలుపు? ఓటమి?
విజ్ఞానం అజ్ఞానానికా?
వివేకం మానవ వినాశానికా?
సమాధానం చెప్పాలి!
సంజాయిషీ ఇవ్వాలి!
ఎదురుచూస్తున్న మానవాళికి;
వెక్కిళ్ళ, ఆగని మనోవ్యధకు!!

[గల్ఫ్‌యుద్ధం తాత్కాలికంగా ఆగినసమయాన్ని పురస్కరించుకుని —రచయిత]

సణుగుడు

* శీనయ్య కాంగ్రెస్‌కు ఇంకా 500 సభలు బాకీ వున్నాడు!

తెలుగుదేశానికి వ్యతిరేకంగా రెండు వందల యాభై సభలు పెట్టి, కాంగ్రెస్‌కు సేవచేశాననేది నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారికొక ఊతపదమైపోయింది. నోరు విప్పి మాట్లాడితే ఈ సెల్ఫ్ డబ్బామోత వాయించకుండా వుండలేకపోతున్నాడాయన ఆత్మస్తుతి పరనింద మనిషి పతనానికి చరమాంకంగా పెద్దలు పేర్కొన్నారు. శీనయ్యకు అవి రెండూ ప్రథమాంకంలోనే సంక్రమించాయి. తన్ను తాను పొగడుకోవడం, అవతలివాడి నెత్తిన దుమ్మెత్తి పోయడం ఆయన నిత్యకృత్యం. వయం కాని దీర్ఘకాలిక జబ్బు మాదిరి ఆయన్ను ఈమాటలదురద అంటుకున్నట్లుంది పాపం. మనల్ని అడిగివుంటే మంచి డాక్టర్‌ను సిఫార్సు చేసివుండవచ్చు-అడగలేదుకాబట్టి ఆ గోల మనకనవసరం.

అయితే 250 సభల డైలాగ్ విన్నప్పుడల్లా నాకు ఒక ప్రశ్న ఉదయిస్తుంటుంది. తన సభిమునిచేసిన రాజీనామాన్ని కూడా విఫలమైన తర్వాత, ఎన్టీఆర్ మెడ పట్టి తనను బయటకుత్రోసిపారేయడంతో, ఆ అక్కసు వెళ్ళగక్కడానికి ఊరూరు తిరిగి మీటింగులు పెట్టింది నిజమే. వాటి సంఖ్య 250 అని ఆయనచెప్పే సంఖ్యనూ విశ్వసిస్తాం. కాంగ్రెస్‌ను ఉద్ధరించడానికి వాటన్నింటిలో నోరుజారగడీసుకున్నాడనీ ఒప్పుకుందాం. అయితే అంతకు క్రితం తెలుగుదేశంలోచేరి కాంగ్రెస్‌ను తిట్టిపోసిన సభల సంఖ్య సంగతేమిటి?

ఆయన మాటలు లెక్కల్లో వున్నాయి కాబట్టి, మనమూ జమాఖర్చుల లెక్క వేయడం సమంజసం. కాంగ్రెస్‌లో చేరిన

డోలేంద్ర

—కొరవ 9 పేజీలో

నెల్లూరు నలుచెరుగుల్లో
విమర్శకుడు

మంత్రులు

సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి లక్ష్మీదేవి 4 తేది ఉదయం నెల్లూరు వచ్చారు. ఇందిరాభవన్‌లో డి సి సి నేత శ్రీ ఆనం సంజీవరెడ్డి నేతృత్వంలో జరిగిన మహిళా సమ్మేళన సదస్సులో పాల్గొన్నారు. మహిళా గురుకుల పాఠశాల సందర్శించారు. కృష్ణపట్నం రోడ్డులో పెంపక కేంద్రం ప్రారంభించారు.

• • •

గిరిజన సంక్షేమ మంత్రి శ్రీ భీమ్‌రావు 7 తేది నెల్లూరు వచ్చారు. గిరిజనసదస్సు ప్రారంభోత్సవం ఆయన కార్యక్రమం. ఆదివాసీ సేవాసంఘం కార్యాలయం, కొన్ని హాస్టళ్ళు సందర్శించారు.

మునిసిపాలిటీపై ప్రభుత్వ దర్యాప్తు?

నెల్లూరు మునిసిపాలిటీ వ్యవహారాలపై దర్యాప్తుకు ప్రభుత్వం సంకల్పించినట్లు విశ్వసనీయంగా తెలుస్తూంది. బడ్జెట్‌తో నిమిత్తం లేని వ్యయం, ఒక పథకానికి కేటాయించిన నిధుల మళ్లింపు, కాంట్రాక్టు పనులలో కీలమైన పేరుతో నిధుల దుర్వినియోగం అనే మూడు అంశాలపై ప్రాథమిక విచారణ జరపమని మునిసిపల్ డైరెక్టరు నుంచి నెల్లూరుతోని కీలక శాయింట్ డైరెక్టరుకు రంది సందేశం అందినట్లు విశ్వసనీయ సమాచారం. దానిపై దాదు కమీషనరను వివరాలు కోరారట. అయితే ఏ అధికారి దీన్ని నిర్ధారించలేదు. దర్యాప్తు రహస్యంగా సాగుతున్నది.

నెల్లూరు మునిసిపాలిటీలో ఏ శాఖ జనసాతేగాని, ప్రతి ఫైలులోనూ ఒక అవినీతిక దాగివుంది. నిష్పక్షపాతంగా విచారణ జరిపితే కావలికి వర్థిల్లగలిగే నెల్లూరుదాకా పట్టణం ఖాయమంటున్నారు. రమేష్‌రెడ్డిగారి పరిపాలన అంత మవంగా వుంటున్నమాట.

రు 100 ల దొంగనోట్లు టౌన్‌లో మారుతున్నాయి

నెల్లూరు టౌన్‌లో వందరూపాయల దొంగనోట్లు విస్తృతంగా చలామణిలో వున్నట్లు తెలుస్తున్నది. మొన్న 4 తేది ఉదయం స్టేట్ బ్యాంకు కార్యాలయంలో ఒక నోటు పట్టుబడింది. స్థానిక దినపత్రిక ఒకదాని పేరనున్న కెరిబోస్ బిల్లు కట్టడానికి కౌంటర్‌లో వచ్చిన సొమ్ములో ఈ నోటు కన్పించింది. సిబ్బంది వెంటనే దాన్ని గుర్తించి, బిల్లు చెల్లించిన వ్యక్తి నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేయించుకొని, స్టేట్ బ్యాంక్ అధికారులకు అప్పచెప్పారట. కెరిబోస్ దళ్ళ వర్తకం చేసే శ్రీ నాయుడు ఈ చర్య తీసుకున్నారు.

ఈ నోటు చూడడానికి అసలు నోటు వలెనేవుంటుందట. చుట్టూవున్న తెల్లమార్జిన్‌తో వ్యత్యాసం కన్పించిందట. ఏమరుపాటుగా వుంటే, అసలు నోట్లమధ్య దానిని గుర్తించడం కష్టమట. ఇటువంటి నోట్లు టౌన్‌లో ఇంకెన్ని చలామణిలో వున్నాయో తెలియదు.

కోటలో ఈ మధ్య పదిరూపాయల దొంగనోటు ఒకటి దొరికింది. నెల్లూరు టౌన్‌లోనే ఒకటి రెండు చోట్ల ఇలాంటి రూపాయలనోట్లు గుర్తింపబడ్డాయని, అయితే వ్యాపారస్తులు అప రమకగ్గరుండే తెంపోని సమస్యతొస్తాయనే భయంతో తగులబెట్టారని చెప్తున్నారు. నోట్లు తీసుకునేటప్పుడు ఒక్కుతగ్గర పెట్టుకొని, పరిశీలించి చూసుకోవడం ఉత్తమంగా కన్పిస్తున్నది.

తుఫాను వెలిసింది!

విద్యుత్ దొంగరవాణాను అరికట్టిన ఆర్ బి వి. బాలకృష్ణారెడ్డిని ఫ్లైయింగ్ స్క్వాడ్ నుంచి బదిలీ చేసి, జే కే బి రగిలించిన సందర్భంలో నెల్లూరుకు దక్షిణంగా అరవై మైళ్ళదూరంలో కేంద్రీకృతమైన వాయు గుండం, జిల్లాలోని రెవిన్యూ సిబ్బంది నిరసనోద్యమ పెనుతుపానుగా మారి జిల్లా రెవిన్యూ కార్యాలయాలను స్తంభింపచేసి తైర్మ ఎస్. బి వెల్, గంగాధరం సస్పెన్షన్‌తో ఉధృతం కావడి రద్దు జిల్లా సరిహద్దునుదాటి బందీ పరిపోయింది. నష్టమేమీలేదు

దీనిపై మారిన నిరసన గలిదాన ప్రారంభించారుగదా!

ఆస్ట్రేలియాకు జి బి. కె.

కోటరీవారి గ్రూప్ స్టడీ ఎక్ఛేంజి ప్రోగ్రాంక్రింద మన శ్రీ జి బి. కె. రెడ్డి లీడరుగా ఐదుగురు సభ్యులు కలిగిన బృందం 18 తేది ఆస్ట్రేలియాకు బయలు దేరి పోతున్నది.

ఈ బృందంలో జి బి కె గాక మరో నెల్లూరీయుడు డాక్టర్ మహంకాళి శివ కుమార్; ఆదోని, బీదర్, దావణగిరి, హరిహరకు చెందిన ఒక్కో సభ్యుడు వున్నారు. ఆస్ట్రేలియాలో వీరి పర్యటన నెలరోజులట.

వయస్సు ననవనని నిర్ణయించి లాభం, సిడ్నీ రోటరియన్ మన బి కె ఈ బృందానికి మా శుభాకాంక్షలు.

డాగ్ షో

కెన్నెల్ క్లబ్ ఆధ్వర్యంలో ఏప్రెల్ 7 తేది టవున్‌హాలులో కుక్క ప్రదర్శన జరుగుతుందని వెటర్నరి అసిస్టెంటు డైరెక్టరు శ్రీ మురుగప్పరెడ్డి తెలియజేస్తున్నారు.

నెల్లూరు బజారు

మొలగొలుకు 9672 (పాతవి)		2600.00
..	క్రొత్తవి	1800.00
-	9674	2700.00
ఐ ఆర్ 20		1826.00
..	64	1660.00
మొలగొలుకు బియ్యం (70 కి)		260.00

పెండ్లిండ్లు

రంగడి రథోత్సవమా!-సి.వి. కళ్యాణోత్సవమా!

[illegible] నెల్లూరు జిల్లా [illegible] గల సర్వేపల్లి కానపర్తివాసులు శ్రీ సి.వి. శేషారెడ్డి - శ్రీమతి లీలావతి కుమార్తె వివాహ సందర్భంలో [illegible] అత్యంత వైభవంగా జరిగింది. రంగడి రథోత్సవమా, శేషారెడ్డి తనయ కళ్యాణ మహోత్సవమా అనిపించింది. [illegible] ఆ పెండ్లికి [illegible] కళ్యాణమంటప ప్రాంగణం [illegible] ఆరోజే రంగడి రథోత్సవం; ఈ పెండ్లిసంబరం [illegible] రథోత్సవం [illegible] జనాన్ని [illegible] తండోపతండాలుగా [illegible] ఎక్కడ చూసినా జనమే! [illegible]

అవధాని శైలజ శేషారెడ్డి [illegible] అల్లుడు శ్రీనివాసులురెడ్డి [illegible] పెళ్లికొడుకు; [illegible] వరుడు, [illegible] నెల్లూరు [illegible] శ్రీ పాటూరు బ్రహ్మారెడ్డి [illegible]

ఈ వివాహానికి సంబంధించి గమనార్హమైన విశేషాలు కొన్ని వున్నాయి. ముందు ముద్రించి వుండే నూతన దంపతుల బొమ్మలను ఇదివరకు పత్రికలలో చూసి వుంటరు. ఆరోజు [illegible] శ్రీనివాసులు రెడ్డి, శైలజలకు [illegible] పత్రికలలో [illegible] ప్రకటనలు ప్రత్యక్షమయ్యాయి. [illegible] మరొకటి— "I take seven steps around the holy fire" అని అమ్మాయి [illegible] పత్రికలో వ్రాసుకుంది. అంటే సప్తపది అన్నమాట. ఎర్రటి ఎండలో [illegible] సూర్యుని చూడటం తప్ప అధునాతన వివాహాలలో హోమం [illegible] దానిచుట్టూ ఏడడుగులు తిరగడం ఎక్కడిది? ఇది పెండ్లిపిలుపులో మరోనావల్టి.

కళ్యాణమండపం శేషారెడ్డిజనంతో కళకళలాడగా, బ్రహ్మారెడ్డిబంగళా విద్యుత్ కాంతులతో [illegible] ధగేల్ మనిపించింది. పెండ్లికి ముఖ్యమంత్రి జనార్దనరెడ్డి అర్ధాంగి శ్రీమతి రాజ్యలక్ష్మమ్మ, నలుగురు అమాత్యులు, శాసనసభ్యులాది ప్రముఖగణం అసంఖ్యాకమనే అనాలి.

కళ్యాణ తోరణం

[illegible] అధ్యక్షులుగా [illegible] సెంట్రల్ [illegible] అధ్యక్షుడు. ఒక టరమ్ ఏఎంసి జిల్లా మార్కెటింగ్ సొసైటీ [illegible] వి. ఆర్. [illegible] అధ్యక్షపదవిని నిర్వహిస్తూ రాజకీయాలకు దూరంగా హాయిగా విశ్రాంతి జీవితం గడుపుతున్న సహృదయ మిత్రుడు శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి. శ్రీమతి శైలజ కుమారుడు. [illegible] రాజకీయమార్గాన్ని అనుసరించకుండా వ్యాపారరంగాన్ని ఎన్నుకున్న [illegible] వివాహం ఫిబ్రవరి 8 తేది వి. ఆర్. హైస్కూలులో వైభవంగా జరిగింది.

భక్తవత్సలంరెడ్డికి నెల్లూరంటే [illegible] కలిగించదా? అంత దూరపు బంధం కాదు!

. . .

నెల్లూరు మండలం పెనుబర్తి స్వస్థానీయుడు, హైదరాబాదు స్థిరనివాసి, న్యాయవాది, సుసంస్కారశీలి అయిన మిత్రుడు శ్రీ పి. రాజగోపాలరెడ్డి తనయ దీప్తి; [illegible] విద్యారంగంలో [illegible] అసిస్టెంట్ ప్రొఫెసర్ [illegible] తనయుడు [illegible] వివాహం [illegible] హైదరాబాద్ [illegible] కాలేజీ ప్రాంగణంలో జరిగింది.

. . .

[illegible] హెడ్మాష్టరు, స్నేహశీలి శ్రీ పి. వి. ఎస్. శర్మ కుమారుడు, హైదరాబాదు [illegible] సర్వీస్ [illegible] శ్రీకాం [illegible] (యు. కె.); హైదరాబాదు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు అధికారి శ్రీ కె. వి. ఎల్. ప్రసాద్ కుమార్తె భారతి (బి. ఎ.) వివాహం ఫిబ్రవరి 22 తేది హైదరాబాదులో జరిగింది.

[illegible] ★

పినాకినీతీరం

(2 వ పేజీ కొరవ)

[illegible]

[illegible] "పనిచేయ్యి; పనిచేసుకోనియ్యి" అనే సూత్రం [illegible] అవసరం వుందిదేమో!

యుద్ధం

(2 వ పేజీ కొరవ)

[illegible] అమెరికా [illegible] కువైట్ నుంచి ఇరాక్‌ను [illegible] ఇరాక్ సైనిక [illegible] అమెరికా లక్ష్యం [illegible] ఇరాక్, సౌదీ, కువైట్‌లలో వున్నాయి. ఇరాన్, ఇరాక్ యుద్ధం తర్వాత అరబ్ రాజ్యాలలో [illegible] ఏర్పడుతుంది.

ఈ పరిణామం అమెరికాకు ఇష్టంలేదు. ప్రపంచాధిపత్యం తమ ఒక్కరి సొత్తు అన్న అహంకారంతో, ఇరాక్‌ను అణచి [illegible]

ఎన్నికలు

(మొదటిపేజికొరవ)

[illegible] "ఈసారి పోటీచేయడం నా తరంకాదని" [illegible] ఎన్నికల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

మొదటి భయం ఇదు; 1989 ఎన్నికల్లో తెలుగుదేశం [illegible] కాంగ్రెస్ అభ్యర్థులు [illegible] ఏలూరు, [illegible] కోటి దాటింది. [illegible] రాజీవ్‌గాంధీ [illegible] పెద్దసాయం చెయలేదు.

నెల్లూరు [illegible] అభ్యర్థులు [illegible] ముఖ్యమంత్రి [illegible]

[illegible] జనార్దనరెడ్డి [illegible] మంత్రివర్గ [illegible] కాంగ్రెస్ అభ్యర్థులను గెల్పించడంతో పాటు, రాష్ట్రంలో [illegible] ముఖ్యమంత్రికి [illegible] రాజశేఖరరెడ్డి, [illegible] పార్లమెంట్‌కు [illegible]

[illegible] మంత్రివర్గ విస్తరణ [illegible] కాంగ్రెస్‌పార్టీ పార్లమెంటు ఎన్నికలు [illegible]

జనవాణి

(8 వ పేజి కొరవ)

సముచితరీతిలో సంస్మరించుకోవలసిందే. కాని అదే ఏకైక కార్యక్రమం కాకూడదు. నిరక్షరాస్యులా నిర్మూలనా సంవత్సరంలో మన పత్రికను పొదడు స్కూలు [illegible] గతిలేదని పత్రిక [illegible] సిగ్గుచేటైన విషయం మరొకటి వుండదు. ఇకనైనా పరిపాలనాధికారులు [illegible] పరిష్కారానికి [illegible] పాటుపడాలి.

నెల్లూరు -బి వి. రఘురామమూర్తి

శివారెడ్డి-పద్యాలు

ఆనం వివేక

కలసిపోయినట్లు కాంగ్రెసుపార్టీలో
చేరినట్లు ఎవరో చెప్పినారు
అయ్యో, ఓ వివేకా! అనమోతేనాడు
కాంగ్రెసోత, ఏకా [illegible]!

స్వరూప-మధుసూదన

అందగాడు వరుడు, అమ్మాయి [illegible]
[illegible] తేడు పెద్దతేడ,
[illegible]
[illegible], వెండ్నివల్ప

శైలజ-శ్రీనివాసులు

అందగత్తె వధువు, [illegible] వస్తాను
పెళ్లి గర్గాపెట్లో, పెద్ద చిన్న,
వేల బంధుకోటి, [illegible] చూసొచ్చ
కడుపుబట్ల [illegible] జవిను.

[illegible]

ముహూర్తాలు లేవు

సంవత్సరసంధి గావున 8 తేది నుండి 16 తేది వరకు ముహూర్తములు లేవు.

మార్చి తిథులు

ఫాల్గుణ బహుళ

9 శని నవమి పూర్తిగ

10 ఆది నవమి ఉ 7.00 గం వ
11 సోమ దశమి ఉ 9.10 ..
12 మంగళ ఏకాదశి ఉ 10.55 ..
13 బుధ ద్వాదశి ప 12.20 ..
14 గురు త్రయోదశి ప 1.30 ..
15 శుక్ర చతుర్దశి ప 1.40 ..

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

తెర కెక్కనున్న పెళ్ళయిన తారలు!

సింగపూర్‌లోని వర్తకుని పెళ్ళాడిన నటి కవిత "నా వైవాహిక జీవితం హాయిగా వుంది" అంటూ కొన్ని సినిమా పత్రికలకు తెల్పింది. ఇంతలో ఏం ముందు కొచ్చిందో ఏమో హఠాత్తుగా మద్రాసు వచ్చిపడింది. "మళ్ళీ నేను సినిమాలలో నటించడానికి నిశ్చయించాను. నాకు ఇంటి పట్టున వుండటం బోర్ కొడుతోంది." అంటది ఓ నిర్మాతతో. "అవునమ్మా, ఇల్లాలన్న తర్వాత ఇంటిపట్టునే వుండాలి — అదిద కూడా తనకు బోర్ కొడుతోంది గనుక సినిమాలో నటిస్తాను అనడం ఏ విధంగా బావుంటుంది" అన్నాడటను తర ఆ ప్రశ్నకు కవిత జవాబు చెప్పలేకపోయింది. మరో సింగపూర్ వర్తకుని వివాహమాడిన రాజ్యలక్ష్మి కూడా మళ్ళీ సినిమాలలో నటించాలనుకుంటోందట. తెలుసుకోకనే! మొత్తంమీద రూపు గుర్తింపుగా వుండని ఇలాంటి తారలు కూడా ఆడపాదడపా నిరూపిస్తూ టారన్నమాట! అసలు సినిమా జీవితం ముగిసిపోయాక పెళ్ళాడి, స్థిరపడాలనుకున్న తారలందరూ ఒక్కొక్కరుగా తిరిగొస్తూంటే, ఇంతమందికి వేషాలు ఎలా దొరుకుతాయని ఓ దర్శకుని ప్రశ్న.

దొంగచాటు షూటింగులు సబ్సిడీకోసం నిర్మాతలపాట్లు!

మద్రాసు పరిసరాలలో తెలుగు చిత్రం షూటింగ్ జరుగుతోందని తెలిసి పత్రికా విలేకరులు వెళ్తే, "సారీ! హీరోయిన్ కోసం ఇక్కడ హఠాత్తుగా షూటింగ్ పెట్టుకోవలసి వచ్చింది. దయచేసి ఈ షూటింగ్ గురించి మీరు ఏ మాత్రం వ్రాయకపోతే మాకెంతో మేలు చేసిన వారవుతారు." అని విజ్ఞప్తి చేస్తున్నారు కొందరు నిర్మాతలు. కథాపరంగా అవసరమైతే 10 శాతం షూటింగ్ అంధ్రేతర రాష్ట్రాలలో జరుపుకోవచ్చు. అంతకు మించితే ఇలా దొంగచాటుగా షూటింగ్ చేసుకోవలసిందే. ఈ విషయమై నటుడు, నిర్మాత మాదాల రంగారావు ఆవేశంచెందారు. "నేడు తెలుగు సినిమారంగం

మద్రాసు సినిమావార్తలు

దోపిడీ వ్యవస్థ చెప్పుచేతల్లో ఉంది. బయట షూటింగ్‌లు జరిపినా మన రాష్ట్రంలోనే జరిగినట్లు దొంగసర్టిఫికేట్లు, దొంగరశీదులు సృష్టించి ప్రభుత్వం కల్పించిన రాయితీలు, సబ్సిడీలు కొందరు నిర్మాతలు పొందుతున్న సందర్భాలను నేను నిరూపించగలను." అన్నారు. తర్వాత అధికారుల ప్రోత్సాహంతో నిర్మాతలు కుమ్మక్కు అయితేనే, ఇలాంటి అవకతవకలు జరగడానికి వీలుంటుంది. కాని, ఇలాంటి అక్రమాలపైన నిఘావేసి ఉంచడం అంత తేలికైన పని కాదు. దీనిని అరికట్టడం ఎవరి తరమూ కాదుకూడా. ఇలాంటి అన్యాయాలు జరుగుతూనే ఉంటాయి మాదాల రంగారావులాంటి వాళ్ళు ఎంత గొంతుచించుకున్నా ప్రయోజనం ఉండదు.

"ఇంట్లో పిల్లి-వీధిలో పులి"లో సురేష్, చంద్రమోహన్

తిరుపతి సినిమా క్షేత్రం

జయసుధ నిర్మించే "కలికాలం", నవశక్తి ఆర్ట్స్ వారి "పరిష్కారం" రాజేంద్ర ప్రసాద్ నటించే "ఇద్దరు పెళ్ళాం ముద్దుల పోలీసు", శివశక్తి పిక్చర్స్‌వారి తొలిచిత్రం మరికొన్ని చిత్రాల షూటింగ్‌లు తిరుపతిలో జరుగుతున్నాయి. ఏడుకొండల స్వామిని దర్శించడానికి వచ్చిన భక్తులు ఆ చిత్రాల షూటింగ్‌లు కూడా చూసి తరిస్తున్నారు. ఇదివరకు భక్తాదులు తిరుపతిలో స్వామిని సేవించాక మద్రాసుకు ప్రయాణమై వచ్చేవారు షూటింగ్‌లు చూడడానికి. ఇప్పుడు ఒక్క తిరుపతి ప్రయాణం కట్టుకుంటేనే చాలు. ఒకే టిక్కెట్‌పై రెండు వాంఛలూ తీరిపోతాయి.

'నిర్ణయం' కూడా నిరాశ పరచింది!

ఇటీవల విడుదలైన చిత్రాలన్నీ అందర్నీ నిరాశపరిచాయి. నాగార్జునతో మురళీమోహన్ నిర్మించిన "నిర్ణయం" చిత్రానికి కొన్నిచోట్ల ఓపెనింగ్స్ తగిలేసి థియేటర్ల వేలాది ఇళయరాజా సంగీతమిచ్చాడు. మలయాళంలో కొమ్ములు తిరిగిన డైరెక్టర్‌ను బుక్‌చేశారు. ఫలితం సున్నా! అలాగే "రాముడు కాదు రాక్షసుడు"తో సుమన్ హీరో దాసరి నారాయణరావు తరయితే, దర్శకుడు అసలీ చిత్రం గురించి మాట్లాడేవారే లేరట. "కడప రెడ్డమ్మ" చిత్రం అసలు ఆడ సేలేదట. ఇలా ఒక్కొక్కటి రెండు ప్రేక్షకులు తిప్పికొడుతున్నారు. ప్రేక్షకులకు కావలసిందేమిటో ఇంకా తెలుసుకునే స్థితిలోలేరు దర్శక నిర్మాతలు. అయినా కొత్త చిత్రాలు హడావిడిగా ప్రారంభమవుతూనే వున్నాయి. బాలకృష్ణ హీరోగా దాసరి నారాయణరావు దర్శకత్వంతో తయారైన "తల్లిదండ్రులు" చిత్రం తల్లికిందులవడం సినీపండితులకు మరింత దిగ్భ్రాంతి కల్గించింది. ★

త్యాగరాజు ఇకలేడు!

'రంగులరాట్నం' 'పావకోసం' వగైరా ఎన్నో చిత్రాలలో దుష్టపాత్రలను అవలీలగా ఒప్పించిన ఆజానుబాహుడు, విలక్షణ నటుడు త్యాగరాజు ఫిబ్రవరి 18 ఉదయం హృద్రోగంతో హైదరాబాద్‌లో మరణించారు. ఈయనకు ఓ చక్కని చిత్రాన్ని నిర్మించే తలంపు వుండేది. కథను కూడా ఈయనే రచించారు. 51వ ఏటనే మృత్యువు ఆయన్ని పొట్టనబెట్టుకుంది.

"విముక్తి" మార్చి విడుదల

సుమన్ హీరోగా కోడి రామకృష్ణ దర్శకత్వంలో నెల్లూరీయుడు టి. వెంకట సుబ్బయ్య సమర్పించే "విముక్తి" చిత్రం మార్చిలో విడుదలవుతుందని నిర్మాత టి. అశోక్‌కుమార్ తెలిపారు. ★

చిరంజీవి కొత్త చిత్రాలు

ఏప్రెల్ 18న కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో ప్రారంభమయ్యే దేవీఫిలిమ్స్ ప్రొడక్షన్స్ చిత్రానికి కె. దేవీవరప్రసాద్ నిర్మాత. జయకృష్ణ, పి. వి. శాస్త్రి నిర్మించే చిత్రానికి కోడి రామకృష్ణ దర్శకుడు. వీబీ నాగేశ్వరరావు నిర్మించే పూర్ణోదయా మూవీస్ చిత్రానికి కె. విశ్వనాథ్ దర్శకుడు.

రాంగోపాల్‌వర్మ దర్శకత్వం వహిస్తున్న "రాత్రి"

తొలిచిత్రం "శివ" తోనే బహుముఖ ప్రశంసలందుకున్న రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో "రాత్రి" చిత్రం ప్రారంభమైంది. సన్నివేశాలు తక్కువగా, ధ్వని-స్పెషల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యత వుంటాయి. లండన్‌లోగాని, హాంకాంగ్‌లో గాని మిక్సింగ్, రీరికార్డింగ్‌లు జరుగుతాయి. కొత్తనటుడు హీరోగా నటించే ఈ సంచలనాత్మక చిత్రంలో రేవతి, రోహిణీ హట్టంగడి, పరేష్ రావల్, జయాభాదురి ఆదిగాగలవారు పాల్గొంటారు. సమర్పణ: బోనీ కపూర్.

బహుముఖ ప్రతిభాశాలి బాలు

అయిదారు భాషాచిత్రాలలో వివిధ మెరుగైన గానంచేస్తున్న ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం బహు ముఖ ప్రజ్ఞాశాలి. "మా చిత్రంలో ఒక పాత్ర వుంది దాన్ని చేస్తే మీరే చేయాలి" అని ఎవరైనా కోరితే బాలు వెంటనే ఒప్పుకునేస్తున్నారు. అలా ఇటీవల ఒప్పుకున్న చిత్రం "ఆత్రం", హీరో దగ్గుబాటి కుమారరాజా హీరోయిన్ గౌతమి, వింజమూరి రఘునందన్, కోట శ్రీనివాసరావు, బాబూమోహన్, అలీ ఇతర పాత్రధారులు.

"సినిమా ఎక్స్‌ప్రెస్" అవార్డులు

"ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రికల గ్రూపుకు చెందిన తమిళ సినిమా పక్షపత్రిక 'సినిమాఎక్స్‌ప్రెస్' పదేళ్ళగా 'దయనోరా' తో కలిసి ఉత్తమ చలనచిత్ర అవార్డులను ఇస్తోంది. ఈ మారు అవార్డులకు ఉత్తమ తెలుగుచిత్రంగా "కర్తవ్యం", ఉత్తమనటిగా విజయశాంతి, ఉత్తమనటుడుగా డాక్టర్ రాజశేఖర్ (మగాడు), ఉత్తమదర్శకుడుగా మోహన్ గాంధి (కర్తవ్యం) 1990 దయనోరా సినీగోల్డ్ అవార్డును 'తిరుశి' కారద, సంగీత దర్శకుడు కె. వి. మహాదేవన్ ప్రభృతులకు దయానావిజన్ లిమిటెడ్ ఛైర్మన్ శ్రీ పి. ఓబుల్‌రెడ్డి ప్రదానం చేస్తారు.

9 మంది కొత్త దర్శకుల సృష్టికర్త రామానాయుడు

1965 లో "రాముడు - భీముడు" సూపర్‌హిట్ చిత్రంతో నిర్మాతగా సినిమారంగంలో ప్రవేశించిన డి. రామానాయుడు ఇంతవరకు తెలుగులో 40, హిందీలో 10, తమిళంలో 10 చిత్రాలు నిర్మించారు. కొన్ని చిత్రాలు అపజయం పొందినా ఎక్కువ చిత్రాలు హిట్ అయ్యాయి. ఈయనచిత్రాలు హిట్ అయినప్పుడు పొంగిపోలేదు; ఫ్లాప్ అయినప్పుడు క్రుంగిపోలేదు. 25 సంవత్సరాలుగా సృజనాత్మక నిర్మాతగా ఈయన జయాపజయాలకు అతీతమైన కథ కోసం, పూర్తి స్క్రిప్టు తయారవనిదే నటీనటుల గురించి ఆలోచించరు. చిత్తశుద్ధితో కృషిచేసే మనిషి మనీ గ్యారంటీ వుంటుందని ఈయన నమ్మకం. చిత్రనిర్మాణంలో ప్రతిశాఖలో ప్రతిదశలో ఏం జరుగుతూందో ఈయన ఎప్పటికప్పుడు తెలుసుకుంటారు. తొమ్మిది మంది కొత్త దర్శకులను పరిచయం చేసిన ఘనత ఈయనకే దక్కుతుంది. ★

మద్రాసు తెలుగు అకాడమీ సత్కారం

మద్రాసులోని తెలుగు అకాడమీ ప్రతి ఏటా వివిధరంగాలలోని ప్రముఖులను సత్కరిస్తున్నట్లే ఈ ప్రజోత్పత్తి ఉగాది నాడు దర్శకనిర్మాత ఎల్. వి. ప్రసాద్, నిర్మాత డి. రామానాయుడు, డైరెక్టర్ కె. విశ్వనాథ్, డైరెక్టర్ కె. బాలచందర్, హీరో చిరంజీవి, హీరోయిన్ విజయశాంతి, సంగీతవిద్వాంసుడు డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ, సంగీత దర్శకుడు ఎం. ఎస్. విశ్వనాథన్, గాయని జిక్కి, బాలతార షామిలి, గాయకుడు జయచంద్రన్, తమిళ హాస్యనటుడు వై. జి. మహేంద్రన్ ప్రభృతి 88 మంది ప్రముఖులకు పురస్కారాలను అందజేస్తారు. మార్చి 17న మద్రాసు మ్యూజిక్ అకాడమీ హాలులో జరిగే ఈ కార్యక్రమానికి అక్కినేని నాగేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. అకాడమీ గౌరవ ఛైర్మన్ పి. ఓబుల్‌రెడ్డి స్వాగతం చెబుతారు. గౌరవాధ్యక్షురాలు షావుకారు జానకి ముఖ్యఅతిథులను సత్కరిస్తారు. గౌరవ ఉపాధ్యక్షుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారు. వినోదకార్యక్రమాలలో పాల్గొనే కళాకారులను కె. విశ్వనాథ్, డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి సత్కరిస్తారు. అకాడమీ సంస్థాపకుడు టి. వి. కె. శాస్త్రి ప్రతి ఉగాదినాడు ఇంతటి హడావిడి చేయడం ఆనవాయితీయే. ★

ఇండేన్ గ్యాస్ వినియోగదారులకు విజ్ఞప్తి

ఇండియన్ ఆయిల్ కార్పొరేషను వారి ఉత్తర్వుల మేరకు, ఇండేన్ గ్యాసు వినియోగదారులు, (కృష్ణ ఏజన్సీ, మరియు బాలాజీ గ్యాసు ఏజన్సి) క్రొత్తను పాసుబుక్కులు తీసుకోవలసి యున్నది. వినియోగదారులు స్వయముగ వచ్చి, వారివారి డిపాజిట్ రశీదు చూపించి, 2 రూపాయలు చెల్లించి క్రొత్తను పాసుబుక్కులను పొందవలసినదిగా కోరడమైనది.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషను ఉత్తర్వుల మేరకు, ప్రతి స్టవుకు వారి రక్షను రక్షణ (Safety) కొరకు ప్రతి రెండు సంవత్సరములకొకసారి తనిఖీ చేయించుకోవలసిన అవసరము వున్నది. ఇందుకు మా మెకానిక్, మీ వద్దకు వచ్చి తనిఖీ చేయుటకు తనిఖీచేయుట కొరకు 10 రూపాయలు చెల్లించవలయును.

—కృష్ణ ఏజన్సీ
—బాలాజీ గ్యాసు ఏజన్సీ

మంచిమనసున్న మనిషి-మా తిరుపతిరెడ్డి తలపెట్టిన మంచిపనిదిగ్విజయం కావాలి!



తిరుపతిరెడ్డి-మనిషెంత మృదువో మనసూ అంతే మృదులం
అందరిమేలూకోరి తానొక్కడే పనిచేయడం ఆయన నైజం
ఆ స్వభావానికనుగుణంగా స్థాపించిన సంస్థే...

సంయుక్త ఫిలిప్స్ లిమిటెడ్

సినిమా ప్రపంచంలో తనకు పరిచయం లేనిశాఖ లేదు-
తాను అనుభవం గడించని రంగం లేదు.
ఆ అనుభవాల సారాన్ని పిండి, తన నిష్ణాతను మేళవించి
తనమిత్రులందరికీ లాభాలపంట పండించను
పగలు రేయనక పనిచేస్తున్నాడు. ఈ మంచిప్రయత్నంలో
మా తిరుపతిరెడ్డి దిగ్విజయం సాధిస్తాడని మా నమ్మిక.

I. R. K. రెడ్డి & సన్స్
H.P.C. డీలర్-పెట్రోలు బంక్
బృందావనం, నెల్లూరు-524 001
ఫోన్స్ : 27091, 28462

నక్సలైట్లు, పోలీసులు, ప్రజలను ఆలోచింపచేసే సామాజిక చిత్రం

పీపుల్స్ ఎన్‌కౌంటర్

దగ్గర దగ్గర ఇరవై సంవత్సరాలుగా ఆంధ్ర రాష్ట్రంలో నక్సలైట్లు అలజడి సృష్టిస్తున్నారు. ఇటీవలి కాలంలో నక్సలైట్లు [illegible] నక్సలైట్ల పోరాట. ఈ పోరాటం కిరాతకంగా, [illegible] వ్యవస్థను [illegible] ఎన్‌కౌంటర్. [illegible] పోలీస్ ఎన్‌కౌంటర్. ప్రజల క్షేమం కోసం పోరాటం సాగిస్తున్నామని నక్సలైట్లు చాటుకుంటున్నారు. ప్రజల రక్షణ కోసం పోరాటం సాగిస్తున్నామని పోలీసులు ప్రకటించుకుంటున్నారు. [illegible]

[illegible] ఈ చిత్రాన్ని అరకులోయలోని [illegible]

[illegible] ఆదివాసీ [illegible] గిరిజనుల [illegible]

చిత్ర సమీక్ష

గిద్దలూరు గోపాలరావు

[illegible] బతుకుల్లోని [illegible] నక్సలిజం [illegible] సామాజిక పరిస్థితులను, నక్సలిజం [illegible] నక్సలైట్లు [illegible]

నక్సలైట్లు, పోలీసులు, గిరిజన ప్రజలు [illegible]

[illegible] ఉన్నాయి! [illegible] మాటలు [illegible]

బతుకులో [illegible] నక్సలైట్‌గా మారిన యువకుడుగా వినోద్ కుమార్ [illegible] శాంతి [illegible] నటనలో విశిష్టత చూపించింది భానుప్రియ. [illegible] రఘురాం నటన [illegible] నక్సలైట్ యువ [illegible] పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా [illegible] [illegible]

[illegible] 1982 [illegible] 760 [illegible] 250 [illegible] 760 [illegible] 500 [illegible]

★

[illegible] ఆ పార్టీ [illegible] 600 [illegible] సంగతి!

సింహపురి

(4వ పేజీ తరువాయి)

చెప్పి మునగపాటి [illegible] గారు. [illegible] కాంగ్రెస్ సేవకే అంకితం అని ప్రమాణం చేసేవారు.

సభలో శ్రీ [illegible], శ్రీ [illegible], శ్రీ [illegible] సుబ్బరాయుడు [illegible] మాట్లాడారు. శ్రీ గుండ్లపల్లి శ్రీధర్ వందనాలు చెప్పారు.

ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం

ఆం|ప్ర ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం నెల్లూరు జిల్లా శాఖకు గౌరవాధ్యక్షుడుగా శ్రీ [illegible], అధ్యక్షుడుగా శ్రీ ఎమ్. [illegible], కార్యనిర్వాహక అధ్యక్షుడుగా శ్రీ ఎ. [illegible], ముఖ్య ఉపాధ్యక్షుడుగా, శ్రీ ఎస్. నారాయణయ్య, ఉపాధ్యక్షులుగా [illegible] శ్రీనివాసులు, జి. శేషగిరిరావు, ఎ. గోపాలకృష్ణయ్య, కార్యదర్శిగా శ్రీ [illegible], కోశాధికారిగా శ్రీ ఎస్. కె. [illegible], సంయుక్త కార్యదర్శులుగా పి. [illegible], టి. మోహనరావు, ఎ. [illegible] కృష్ణ, వి. [illegible], ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా శ్రీ ఎస్. వి. సుబ్బరాజు, శ్రీమతి ఎ. [illegible], శ్రీ [illegible], శ్రీ పి. [illegible] ఎన్నికైనారు.

జనతాదళ్ సమావేశం

జనతాదళ్ జిల్లా కార్యవర్గం సమావేశం [illegible] జరిగింది. [illegible] శ్రీ [illegible] జిల్లా [illegible] నియమించారు.

తెనాలి ప్రిన్సిపల్ సబ్ కోర్టులో

[illegible] O.P 5/1991

[illegible]

-పిటీషనర్లు

[illegible] తెనాలి [illegible] సర్టిఫికేట్ [illegible] 10-4-91 ఉదయం 10.30 గంటలకు [illegible] సర్టిఫికేటు [illegible]

వాయిదా 10-4-91

-[illegible] రామనాధరావు

అడ్వొకేటు

లీజుకు లేక అమ్మకానికి

[illegible] అమ్మకమునకు లేక లీజుకు ఇవ్వబడును. ఇతర వివరములకు ;

ఎ. వి. డి. రెడ్డి

16/784, [illegible]

నెల్లూరు-524 002

నెల్లూరు అఫిషియల్ రిశీవరు కోర్టులో

కావలి సబ్‌కోర్టు

I P No. 1/1990

[illegible] వెంకటసుబ్బారెడ్డి

S/O. పేరారెడ్డి, [illegible] గ్రామము

నెల్లూరుజిల్లా -ఇన్‌సాల్వెంటు

పై నెంబరు ఐ పి లోని ఇన్‌సాల్వెంటు [illegible] గ్రామంలోని భూమిని 1400 [illegible] 1-7-90 నుండి 30-6-91 వరకు [illegible] 15-3-91 తేది పగలు 2 గంటలకు నెల్లూరులో [illegible] ఆఫీసులో నావల్ల బహిరంగముగా వేలం వేయబడును. [illegible] ఈ ఆఫీసులో తెలుసుకొనవచ్చును -అఫిషియల్ రిశీవరు

R 22 నోటీసు గూడూరు సబ్‌కోర్టులో

E. P. 24/90 O.S. 2/81

[illegible] సుందరరామిరెడ్డి -డిక్రీ

Vs.

[illegible] గంగారామిరెడ్డి -జడ్జిమెంటు

1) [illegible] గంగారామిరెడ్డి [illegible] 27-3-91 తేది ఉదయం 10 గంటలకు పై కోర్టులో [illegible]

-[illegible] సుబ్బరామిరెడ్డి

[illegible]

ఉత్తరక్రియలు

మా తల్లి

కావల్ రెడ్డి రమణమ్మగారు

కొత్తకోడూరు

1-3-91 తేది శుక్రవారం స్వర్గస్థులైరి.

వారి ఉత్తరక్రియలు

13-3-91 తేది కొత్తకోడూరులో

మా స్వగృహమున జరుగును. కావున

బంధుమిత్రులు తెలియగోరుతాము

కావల్‌రెడ్డి [illegible]రామిరెడ్డి, రామకృష్ణారెడ్డి,

వెంకటరమణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి

మరియు కుటుంబసభ్యులు

HEARTIEST WISHES TO OUR HEART IN HEART LIKE FRIEND



I am Very Glad...

Dr. M. TIRUPATI REDDY

A best friend of mine and a man of many successes throughont his career wish to Sha e his Experience as well as his Prosperity which he attained after a hell of hard work through his abitious new C(ni venture ..

Samyukta Films Limited

MADRAS

I am very much happy that many of our common friends in India and abroad are patting on his back by extendig their myth to his endeavour. I also trust very much that "TIRUPATI REDDY" will certainly succeed in his new venture. My best wishes.



Dr. V. Dasaradharama Reddy,

Cardiologist,

CALIFORNIA - U. S. A.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore